ప్రజాశక్తి
మంగళవారం 19 నవంబర్ 2024
5
అల్లూరి సీతారామరాజు

సిపిఎం జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి -అనంతగిరి : వచ్చేనెల 4,5 తేదీల్లో పాడేరులో నిర్వహించే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక జెడ్‌పిటిసి దీసరి గంగరాజు, సిపిఎం మండల కార్యదర్శి కిల్లో మొస్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. మహాసభలకు పార్టీ అభిమానులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు విరివిగా విరాళాలిచ్చి జయప్రదానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోమ్మెల. నాగులు, వంతల భద్రయ్య, దీసరి దేముడమ్మ, కందుల పూర్ణానంద్, సొంటరి. పొట్టన్న పాల్గొన్నారు

ఐటిడిఎల వద్ద ఆశా వర్కర్ల ఆందోళనలు

ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి-రంపచోడవరం

ఆశా వర్కర్లతో గత ప్రభుత్వంలో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించి జిఓలను వెంటనే విడుదల చేయాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల వద్ద ఆశా వర్కర్లు భారీ ఆందోళనలు చేపట్టారు. రంపచోడరంలో స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఐటిడిఎ పివోకి సమస్యలతో కూడిన వినితిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆశా యూనియాన్ జిల్లా కార్యదర్శి మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం దిశగా కుదిరిన ఒప్పందాలు జీవోలను తొమ్మిది నెలలు కావస్తున్నా ఇంకా విడదలు కాకపోవడం దారుణమన్నారు. ఆశావర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా చెయ్యడం సరికాదన్నారు. రిటైర్‌మెంట్ వయస్సు అరవై నుండి 62 సంవత్సరాలకు పెంపుదల జీవో రాకపోవడంతో ఆశావర్కర్లు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 60 వేల జీవోని వెంటనే ఇవ్వాలని, బలవంతపు రిటైర్‌మెంట్ చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరికీ వేతనంతో కూడిన మేటర్నెట్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆరు లక్షల రూపాయలు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అత్యవసర సమావేశాలకు టీఏడీఏలు కచ్చితంగా చెల్లించాలని, రికార్డ్స్ ప్రభుత్వం ఇవ్వాలని, నాణ్యమైన సెల్ ఫోన్స్ ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారం చేయకుంటే ఆందోళన తీవ్ర తరం చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.శాంతిరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలింకోట రమణమ్మ, నాయకులు కొమరం, చెల్లాయమ్మ, కే రాధమ్మ, లాలీ బాయ్, సవీర్ల, వెంకటలక్ష్మి, పోచమ్మ, గౌరీ దేవి, వి.మార్తమ్మ, ఎస్, మంగయమ్మ పాల్గొన్నారు.

చింతూరు ఐటిడిఎ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్

రంపచోడవరంలో ర్యాలీ నిర్వహిస్తున్నఆశా వర్కర్లు

చింతూరు : గత ఐదేళ్లుగా జరిగిన ఆందోళనలో భాగంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైద్య శాఖ ఉన్నతాధికారులు, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో చర్చలు జరిపి, చేసిన ఒప్పందాలకు సంబంధించి జీవోలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ఐటిడిఎ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు అతి తక్కువ వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తున్నారని, అందరూ ఎనిమిది గంటల పని చేస్తే ఆశా కార్మికులు 24 గంటలు పని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొంతమంది ఆశ వర్కర్లు విధి నిర్వహణలో చనిపోతున్నారని వారికి బీమా సౌకర్యం కూడా వర్తించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేయని సెల్ ఫోన్లు ఇచ్చి ఫీల్డ్ వర్క్ చేయాలని, రిపోర్టులు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని, దానితో ఆశా కార్మికులు మానసికంగా క్రుంగిపోతున్నారని పేర్కొన్నారు. 14 రకాల రికార్డులు ఆశ వర్కర్లు నిర్వహిస్తున్నారని, ఆ రికార్డులకు సంబంధించి ప్రభుత్వమే సరాఫరా చేయాల్సి ఉండగా ఆశ వర్కర్లకు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేసి వేతనంలో నుండి కొనుగోలు చేయిస్తున్నారని తెలిపారు. అనారోగ్యం బాగో లేకపోయినా, కుటుంబాల అవసరాల రీత్యా సెలవులు పెట్టుకోవడానికి అవకాశం లేదన్నారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని ఏవో రాజశేఖర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, ఆశా నాయకులు ముత్తమ్మ, నూతన, సుజాత, శ్రీదేవి, లక్ష్మి, జయ, ఉష, రేణుక, ఝాన్సీ, నర్సమ్మ, సన్మతి, సత్తెమ్మ, అనిత, భద్రమ్మ, తిరుపతమ్మ, కవిత, మంజు, కళ్యాణి, రాధా, రాములమ్మ పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని గిరిజన రైతులు దళారుల దగ్గర మోసపోకుండా పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులతో సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డతీగల మండలంలో మూడు ధాన్య కొనుగోలు కేంద్రాలు, దేవిపట్నంలో నాలుగు, గంగవరంలో నాలుగు, మారేడుమిల్లిలో ఒకటి, రాజవొమ్మంగిలో ఆరు, రంపచోడవరంలో ఆరు, వై.రామవరంలో నాలుగు, మొత్తం రంపచోడవరం ఏజెన్సీలో 28 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది ఏజెన్సీలో 17,320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని రైతులకు సూచించారు. ఏజెన్సీలో పంటలన్నీ కోతులు పాడు చేస్తున్నాయని, కోతుల నివారణ కొరకు తగిన సూచనలు చేయాలని కోరారు. కోతులు నివారణకు పైలెట్ ప్రాజెక్టుగా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ఒక గ్రామాన్ని ప్రతిపాదించాలన్నారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ప్రాజెక్ట్ ఉద్యానవన శాఖ అధికారి కె.చిట్టిబాబు, ఏఎస్ఓ విజయ భాస్కర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కె.సావిత్రి, సిహెచ్‌కెవి చౌదరి, మండల వ్యవసాయ శాఖ అధికారులు కె.లక్ష్మణ్, ఉషారాణి, వెంకటేశ్వర్లు, స్రవంతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కిరణ్

23న సిపిఎం మండల మహాసభ

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని పెద్ద మట్టపల్లి పంచాయతీ పరిధి మెట్టగూడెం గ్రామంలో ఈ నెల 23న సిపిఎం మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ తెలిపారు. మండలంలోని రేఖపల్లి పంచాయతీలోని బొప్పెన భీమయ్య భవనంలో సోమవారం పూనెం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ మహాసభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు పంకు సత్తిబాబు, పులి సంతోష్ కుమార్, కుంజ నాగిరెడ్డి, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, పోడియం శ్రీరామ్మూర్తి, చిక్కాల రామారావు, సోడి, మల్లయ్య, తోడం రాజు, గొంది దారయ్య, పండ వెంకటేశ్వర్లు, పులి బుజ్జి, వాళ్ల కృష్ణారెడ్డి, ఖాదర్, కొండారెడ్డి, కారం సత్తిబాబు, తుర్రం బాబురావు, సర్పంచ్‌లు కారం బుచ్చమ్మ, వేటి లక్ష్మి, కాంతారావు, వేటగాని సూరి, ముసలి సత్యనారాయణ, నాగరాజు, ఆసు లక్ష్మయ్య, తాతబాబు రెడ్డి, వీర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టీచర్ లేక విద్యకు దూరమవుతున్న చిన్నారులు

ప్రజాశక్తి-కూనవరం

మండలంలోని కూటూరు పంచాయతీ పరిధి ముల్లూరు పాఠశాలలో ఉపాధ్యాయులు లేక అక్కడి చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని ఆ పంచాయతీ సర్పంచ్ బొగ్గా వెంకమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ముల్లూరులో సోమవారం వెంకమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో 25 మంది విద్యార్థులు ఉన్నారని, ఉపాధ్యాయులు లేకపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గతంలో ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేవారని, ఇప్పుడు ఒక్కరు కూడా లేరని, దీంతో పిల్లలు చదువుకి దూరం కావడం విచారకరమన్నారు. ప్రభుత్వం, అధికారులు ఉపాధ్యాయులను కూడా నియమించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు గుర్తించి ఆ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ శీలం రామమ్మ, బొడ్డు కాంతమ్మ, మాజీ ఎంపీటీసీ మేకల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు లేని పాఠశాలను సందర్శించిన సర్పంచ్ తదితరులు

సమస్యలను పరిష్కరించకుంటే 25 నుంచి సమ్మెబాట

- ఐటిడిఎ ఎదుట 108 ఉద్యోగుల ఒకరోజు నిరాహార దీక్ష

108 ఉద్యోగుల రిలే నిరాహార దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సిఐటియు నేత సుందరరావు

పజాశక్తి పాడేరు : తమ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, 25లోగా పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేస్తామని 108 అంబులెన్స్ సర్వీస్ ఉద్యోగుల యూనియన్ అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ త్రినాధరావు, బి శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం ఐటిడిఎ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు.దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు ప్రారంభించి, 108 ఉద్యోగులకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా సుందరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 108 ఉద్యోగులంతా కొద్ది రోజులుగా శాంతియుత నిరసనలు చేపట్టి, యాజమాన్యానికి, అధికారులకు వినతిపత్రాలను అందజేసినా, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

108 ఎంప్లాయిస్ యూనియన్ అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు త్రినాధరావు, శ్రీనివాస్ మాట్లాడుతూ, 108 అంబులెన్స్ వ్యవస్థను ప్రభుత్వమే నేరుగా నిర్వహించి, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎనిమిది గంటల పనిదినం అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో తమకు వెయిటేజి ఇవ్వాలని, వైద్యఆరోగ్యశాఖ ఇఎంటి పోస్టుల్లో 108 ఇఎంటిలను నియమించాలని, జిఒ 49 ప్రకారం నెలకు రూ.4వేలు చెల్లింపులు పునరుద్ధరిం చాలని, సహజ ప్రమాదం మరణం పొందిన ఉద్యోగి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, మూడేళ్ల ఇంక్రిమెంట్లు,ఇఎల్స్, ఇతర బకాయి లను తక్షణమే చెల్లించాలని,108 వాహనాలకు శాశ్వతభవనం కల్పించాలని కోరారు.

ఆయా సమస్యల పరిష్కారంలో నిరక్ష్యంపై ఈనెల 8న విజయవాడలో రాష్ట్ర కమిటీ సమావేశంలో 26 జిల్లాల ఉద్యోగ ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం మేరకు 11న ప్రభుత్వ అధికారులకు, యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేశామన్నారు. అప్పటినుండి పలు నిరసనలు చేపడుతున్నా కదలిక లేదన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద విధులలో లేని ఉద్యోగులంతా ఒక రోజు రిలే దీక్ష చేపడుతున్నా మన్నారు. ఇప్పటికైనా స్పందించకుంటే, ఈనెల 25 తర్వాత నిరవధిక సమ్మె చేస్తామ్మని హెచ్చరించారు. సమ్మె కారణంగా రాష్ట్ర ప్రజలకు కలిగే ఆసౌకర్యానికి పూర్తిగా యాజమాన్యం, ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రిలేదీక్షలో ప్రసాదు, తేజ,శ్యాము, దావీదు, శ్రీదేవి, సుజాత, శ్రీదేవి, మల్లికా, జిల్లాలని 22 మండలాల 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రమదానంతో బండరాళ్ల తొలగింపు

- బ్లాస్టింగ్ తర్వాత రోడ్డు వెంబడి వదిలేసిన భారీ శిలలు
- రాకపోకలకు ఇక్కట్లయినా పట్టించుకోని అధికారులు
- స్వచ్ఛందంగా తొలగించిన వెలగపాడు గిరిజనులు



బండరాళ్లను తొలగిస్తున్న వెలగపాడు గిరిజనులు

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలోని కరకవలస నుంచి వెలగపాడు వరకు రోడ్డు నిర్మాణంలో ఎక్కడికక్కడే అడ్డదిడ్డంగా వదిలేసిన బ్లాస్టింగ్ చేసిన బండరాళ్లను సోమవారం గత్తుం పంచాయతీ వెలగపాడు గ్రామ గిరిజనులు స్వచ్ఛందంగా శ్రమదానంతో తొలగించారు. బ్లాస్టింగ్ చేసిన బండరాళ్లు రోడ్డుకు ఇరువైపులా ఎక్కడికక్కడే కొన్నాళ్లుగా వదిలేయడం, ఆ తర్వాత వర్షాలు కురవడంతో రాకపోకలకు వీలులేకుండా పోయిందని వెలగపాడు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో ఎట్టకేలకు గ్రామస్తులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తలో పలుగు, పార, గునపాలను పట్టి, కరకవలస నుంచి వెలగపాడు వరకు మూడు కిలోమీటర్లు దూరం పొడుగున్నా రోడ్డు వెంబడి ఉన్న రాళ్లను తొలగించే పనులు చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి, తమ రహదారి కష్టాలను పట్టించుకోవాలని, వెలగపాడు నుంచి కరకవలస వరకు రోడ్డును పటిష్టపరిచే చర్యలు చేపట్టాలని వెలగపాడు గిరిజనులు వి.కొండబాబు, వి. సుందరరావు వి.లింగరాజు,జి.మహేష్,జి. సుక్రన్న కోరుతున్నారు.

బాధ్యతల స్వీకరణ అనంతరం మాట్లాడుతున్న శ్రావణ్ కుమార్

గిరిజన రైతుల సంక్షేమమే ధ్యేయం

- బాధ్యతల స్వీకరణలో జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గిరిజన రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన బీచ్ రోడ్డులోని జిసిసి కార్యాలయంలో సోమవారం ఉదయం ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఇది గిరిజనులకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. మన్యం అభివృద్ధికి జిసిసి తోడ్పాటునిస్తోందన్నారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తామన్నారు. సిఎం విజన్‌తో అరకు కాఫీ ప్రపంచ దేశాలకు విస్తరించనుందన్నారు. దళారుల బారి నుంచి గిరిజన రైతులను రక్షిస్తానన్నారు. సంస్థ పాత వాహనాలకు మరమ్మతులు, కొత్తవి కొనుగోలు, ఉద్యోగ కల్పన, పంట నష్టం లేకుండా చూడటం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సీతంపేట, కొమరాడ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తామని, అంతేకాకుండా ప్రస్తుత జిసిసి కార్యాలయం స్థానంలో 16 అంతస్తులతో కొత్త భవనం నిర్మిస్తామని, దేశంలోని అన్ని ప్రముఖ నగరాల్లో అరకు కాఫీ లభించేలా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిసిసి వైస్ ఛైర్మన్ అండ్ ఎమ్‌డి కల్పనా కుమారి, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు.

కౌమార బాలికల సాధికారతకు

'కిశోరి వికాసం'

మాట్లాడుతున్న గ్రామ సచివాయాల జిల్లా నోడల్ అధికారి కుమార్

ప్రజాశక్తి - పాడేరు : కౌమార బాలికల సాధికారతకు 'కిశోర వికాసం' పథకం ఎంతో దోహద పడుతుందని గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పిఎస్.కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కాఫీ హౌస్‌లో మిషన్ వాత్సల్యలో భాగంగా కిశోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమశాఖతోపాటు వైద్య ఆరోగ్య, విద్యా, సెర్ప్, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు కౌమార బాలబాలికల వికాసానికి కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు కౌమార బాలికలకు ఆరోగ్యం, విద్య, రుతుక్రమంలో పరిశుభ్రత, పౌష్టికాహారం, ఉపాధి కల్పన, బాల్యవివాహాల నిరోధం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉద్యోగులతోపాటు, తల్లిదండ్రులు సహకరించాలని, పోలీస్ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన శిక్షకులతో జిల్లాలో సంబంధిత శాఖల అధికారులకు శిక్షణనిస్తున్నామన్నారు. మండల స్థాయి అధికారులందరూ గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించి, గ్రామంలో బాలికకు కార్యక్రమ ముఖ్యోద్దేశ్యాన్ని తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఆరు శాఖలకు చెందిన అధికారులు మండల, గ్రామ స్థాయిలో ఫంక్షనరీస్ అందరికీ శిక్షణ ఇస్తారని, గ్రామస్థాయిలో కౌమార బాలికలను గుర్తించి వారిని బృందాలుగా చేసి వివిధ అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సైబర్‌నేరాలకు దూరంగా, సమాజానికి ఆదర్శంగా ఉండాలన్నారు. డిఐఒ డాక్టర్ సాధన మాట్లాడుతూ ఆహారం తీసుకునే ముందు తరువాత ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రపరచుకోవాలన్నారు బాలికలు రక్తహీనతకు గురికాకుండా బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐరన్ మాత్రలు అందుబాటులో ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దుంబ్రిగుడ, హుకుంపేటఎంపిడిఒలు ప్రేమ సాగర్, రమాదేవి, డివిజన్ పరిధిలోని సిడిపిఒలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, విద్య, వైద్యఆరోగ్యం, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛందసంస్థలు పాల్గొన్నాయి.

వంద రోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష

హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిఇఒ బ్రహ్మాజీరావు

ప్రజాశక్తి -దుంబ్రిగుడ: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు సూచించారు. సోమవారం అరకు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు.10 వ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని, వారానికి ఒకసారి అసెస్మెంట్స్ నిర్వహించి, పరిశీలించాలని ఉపాధ్యాయులకు సూచించారు.. అలాగే పాఠశాల రిజిస్టర్లు తనిఖీ చేశారు. అపార్ ప్రోగ్రాస్ ఎంతవరకు పూర్తి చేసారని ప్రధానోపాధ్యాయులు ఎం.జాన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఒకేషనల్ విద్య, ఐటి, అగ్రికల్చర్ రికార్డ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

డ్రెయినేజీ ఆక్రమణలు తొలగించాలి

అధికారులకు వినతిపత్రం ఇస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి -జి. మాడుగుల : రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ మూసేసి, దుకాణాలు ఏర్పాటుతోపాటు పక్కా నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని వెంటనే తొలగించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో సోమవారం వినతిపత్రాలను అందజేశారు. రోడ్డుకిరువైపులా ఉన్న కాలువలను మూసేసి,పాత పంచాయతీ కార్యాలయం వద్ద కొత్తగా రెండు బడ్డీలు వెలిశాయని, దీంతో డ్రైనేజీ సమస్య ఉత్పన్నతయమ్యే పరిస్థితి ఉన్నందున తక్షణమే తొలగించాలని కోరారు. అక్కడ డ్రైనేజీకి మరమ్మతులు చేపట్టాలన్నారు.



కిడారిని అభినందిస్తున్న పాడేరు, చింతపల్లి టిడిపి నేతలు, దుంబ్రిగుడ డీలర్లు

జిసిసి చైర్మన్ కిడారికి అభినందనల వెల్లువ

ప్రజాశక్తి -పాడేరు: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా కిడారి శ్రావణ్‌కుమార్ సోమవారం విశాఖపట్నం జిసిసి కేంద్ర కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కిడారి అభిమానులు సహచరులు ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విశాఖపట్నం తరలి వెళ్లి ఆయనకు స్వయంగా కలిసి అభినందనలు తెలిపారు పూల మాలలు వేసి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాడేరు నియోజకవర్గానికి చెందిన టిడిపి యువ నాయకుడు, ఎపిటూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు, కిడారి శ్రావణ్ కుమార్‌ను సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శోభ శ్రీనివాస్, గోల్లోరి గోపాలకృష్ణ. తరలి వెళ్లారు.

దుంబ్రిగుడ:రాష్ట్ర జిసిసి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కిడారి శ్రావణ్ కుమార్‌కు విశాఖపట్నంలో స్థానిక జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ బి లచ్చన్న, వైకుంఠం, ఎస్ కష్ణంరాజు, ఉపాధ్యక్షులు జిఎల్ మూర్తి కోశాధికారి బి విక్రం దేవ్, కేవీపీఎస్ మూర్తి, డి సాంబమూర్తి, సమాచార కార్యదర్శి ఈశ్వరరావు, సోమేశ్వరరావు ,రవి పాల్గొన్నారు.

చింతపల్లి : జిసిసి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కిడారి శ్రావణ కుమార్‌ను టిడిపి చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, నాయకులు చిందాడ అప్పారావు(చిన్న), ఎర్ర బొమ్మల, కొమ్మంగి పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు మామిడి రాజబాబు, సుదర్శన్, పవన్ కుమార్ తదితరులు సోమవారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మన్య ప్రాంతంలో గిరిజన సహకార సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

పుస్తక పఠనం ద్వారా మెరుగైన జ్ఞానం

స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మూర్తి

ప్రజాశక్తి- అరకులోయ : విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవడం ద్వారానే మెరుగైన జ్ఞానం కలుగుతుందని అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పిఎస్ఎన్. మూర్తి అన్నారు. అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లు వచ్చాక ప్రతిఒక్కరిలో పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గిపోయిందన్నారు. అనేకమంది పుస్తకాలు చదవడం నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకపఠనం అలవరచుకోవాలని, . గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్విజ్, జికె పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.బాలరాజు డాక్టర్ సుభాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానికశాఖ గ్రంథాలయంలో కేజీబీవీ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులకు కుర్చీలాట పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఎస్

మాట్లాడుతున్న స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మూర్తి

మాట్లాడుతున్న చిన్నయ్యపడాల్

నాలుగో రోజుకు అవుట్‌సోర్సింగ్ టీచర్ల దీక్ష

ప్రజాశక్తి -పాడేరు : ప్రభుత్వాల మోసకారి విధానాలవల్లే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థ నడుస్తోందని, దీన్ని వ్యతిరేకిస్తూ, ఉద్యోగులు పోరాడి ప్రభుత్వంపై విజయం సాధించాలని ,సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. సోమవారం పాడేరు ఐటిడిఎ ఎదుట నాలుగు రోజులుగా గురుకులాల అవుట్‌సోర్సింగ్ టీచర్లు, లెక్చరర్లు చేపడుతున్న రిలేదీక్షా శిబిరాన్ని సందర్శించి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15ఏళ్లుగా 17 వందల మంది అతి తక్కువ జీతాలతో పని చేస్తున్నా, వారి సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. అవుట్‌సోర్సింగ్ అటెండర్లకు రూ.15వేలు, డ్రైవర్లకు రూ.18,500, పిఇటిలకు రూ.10,900, టిజిటిలకు రూ.14వేలు, జూనియర్ లెక్చరర్లకు రూ.18వేలు నెలసరి వేతనాలు ఇస్తున్నారని, ఇచ్చిన వేతనాలే అరకొరగా ఇస్తుండగా, వాటిల్లో కేడర్‌ను బట్టి వ్యత్యాసం మరింత చోద్యమన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగుల వలే సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉమామహేశ్వరరావు, ఎల్ సుందరరావు, గిరిజన సంక్షేమ గురుకులాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కొండబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలి

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలం రేఖపల్లి గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ వైద్యశాలకు దగ్గరలో, నిరంతరం రద్దీగా ఉండే ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన మద్యం షాపును తక్షణమే అధికారులు తొలగించాలని ఎపి ఆదివాసీ గిరిజన సంఘం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న మహిళలు ఇక్కడ మద్యం షాపు వద్దు మహాప్రభో అహా అంటూ ఆందోళనలు చేపట్టి అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రహదారి పక్కనే ఉండడం వలన గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. తక్షణమే నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న మద్యం షాపును తొలగించాలని, లేదంటే స్థానిక ఆదివాసీలు మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

రేపటి నుంచి గండి పోచమ్మతల్లి దర్శనాలు

ప్రజాశక్తి-దేవీపట్నం : దేవీపట్నం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి దర్శనాలు పున:ప్రారంభానికి అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. మూడు నెలల విరామం అనంతరం బుధవారం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత మూడు నెలల నుంచి అమ్మవారి ఆలయం తెరుచుకోని విషయం తెలిసిందే.

మద్యం పట్టివేత

ప్రజాశక్తి-దేవీపట్నం : మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయ సమీపంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం బాటిల్స్‌ను పట్టుకున్నారు. రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ దీనికి సంబంధించిన వివరాలను సోమవారం వెల్లడించారు. సోమవారం ఎక్సైజ్ సీఐ సిబ్బందితో కలిసి పోచమ్మ గండి ప్రాంతంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎనిమిది మద్యం సీసాలు కలిగి ఉన్న అప్పన్న బాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎవరైనా అక్రమంగా మద్యం తరలించిన, అమ్మిన, వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేయడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

వర్కర్ల జీతాలతో అంగన్వాడీల నిర్వహణ

సిఇపిఒలు, సూపర్‌వైజర్ల తీరుపై సిఐటియు ధ్వజం

ప్రజాశక్తి- పాడేరు : అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు ప్రభుత్వపరంగా ఉచితంగా అందిచాల్సిన సామగ్రిని పలుచోట్ల ఆయా కేంద్రాల అంగన్వాడీ టీచర్ల జీతాలతో ఐసిడిఎస్ సిడిపిఒలు, సూపర్వైజర్లు కొనుగోలు చేయిస్తున్నారని, దీనిపై తక్షణమే జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, తగు చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేవారు. సోమవారంపాడేరు సిఐటియు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు అంగన్వాడీల జీతాల నుంచి వస్తువులు, గ్యాస్ రెగ్యులేటర్, సెంటర్ నిర్వహణ సెన్సార్ కుక్కర్లు, రికార్డులు, షార్ట్ పేపర్స్, స్కెచ్ పెన్నులు కొనుగోలుతోపాటు మొబైల్ డేటా బ్యాలెన్స్ వేయిస్తున్నారని, ఇపుడు అదనంగా సెంటర్లో ఏర్పాటుచేసే ప్రీస్కూల్ టైం టేబుల్ బ్యానర్స్, సెంటర్లో అందించే భోజనం వివరాలు టేబుల్, ఉచిత అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లుతో కూడిన మూడు బ్యానర్స్‌ను అంగన్వాడీ కేంద్రాల టీచర్లే ప్రింటింగ్ చేయించుకోవాలని సూపర్వైజర్లు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. దీనికోసం ఒక్కొక్క సెంటర్ నుంచి అంగన్వాడీ వర్కర్లు రూ.500 నుంచి రూ.600 వసూలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. అరకొర జీతాలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న అంగన్వాడీలతో, ప్రభుత్వం నుంచి ఉచితంగా ఇవ్వాల్సిన వాటన్నింటినీ కొనుగోలు చేయడం, దానికోసం తీవ్ర ఒత్తిడి చేయడం సరికాదన్నారు. దీనిపై తక్షణమే జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు లేనిపక్షంలో తాము చలో కలెక్టరేట్ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంగన్వాడీలకు ప్రభుత్వమిచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,ఎస్‌బి పోతురాజు, బొండా సన్నిబాబు, శంకరరావు, జిల్లా సహాయ కార్యదర్శులు, జి సత్యనారాయణ, జీనబంధు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష

సమీక్షలో మాట్లాడుతున్న ఎంపిడిఒ కుమార్

ప్రజాశక్తి -అనంతగిరి : మండలంలోని 24 పంచాయతీల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపిడిఒ ఎవివి.కుమార్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలు, ఇంటింటాజియో ట్యాగింగ్ లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి ఆధార్ మొబైల్‌నెంబర్, బ్యాంకు ఖాతాలు, ఎన్‌పిసిఐ అనుసంధానంపై సచివాలయం సిబ్బంది దృష్టిపెట్టాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లుప్రతి ప్రభుత్వ స్కూల్‌ను సందర్శించి టీఎంఎఫ్, స్కూల్ శానిటేషన్‌పై సర్వే చేయాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా యాజమాన్యనికి సూచనలు చేయడం,కరెంట్ మీటర్లకు సంబంధించి సిక్స్ స్టెప్ వాలిడేషన్ పూర్తి చయం వద్వారా గిరిజన లబ్ధిదారులు కూడా 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సదుపాయం లబ్ది పొందేలా చూడాలన్నారు. దీనిపై లబ్ధిదారులను గుర్తించి నివేదించాలన్నారు. ఈ నెల నుండి సచివాలయం ఉద్యోగులు బయోమెట్రిక్ విధానంలో హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో డస్ట్‌బిన్ల ఏర్పాటు

ప్రజాశక్తి- అనంతగిరి : మండలంలో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉన్న అనంతగిరి. బొర్రా. కొండిబా పంచాయతీలలో మెరుగైన పారిశు ధ్యాన్ని చేపట్టే చర్యల్లో భగంగా మండల పరిషత్ సౌజన్యంతో డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేశామని ఎంపిపి శెట్టి. నీలవేణి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఎకో టూరిజంలో భాగంగా 15 డస్ట్ బిన్లను కొనుగోలు చేసి అనంతగిరి పంచాయతీకి ఐదు, బొర్రాకు ఆరు, ములియ గూడ జంక్షన్, కొండిభ పంచాయతీ దముకు వద్ద చెరో రెండు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకులతోపాటు ఇక్కడ వ్యాపారులు ,హోటళ్ల యజమానులు డస్ట్‌బిన్ల వినియోగం ద్వారా సంపూర్ణ పారిశుధ్య పరిరక్షణకు సహకరించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని సూచించారు. కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమ్మెల. రూతు నాగులు, ఎంపిడిఒ ఎవివి.కుమార్, కార్యదర్శి సిఎస్.దేవా పాల్గొన్నారు

డస్ట్ బిన్‌లను ఏర్పాటుచేస్తున్న ఎంపిపి నీలవేణి

జన్‌మన్ గృహ నిర్మాణాలకు రూ.5 లక్షలు ఇవ్వాలి

జికె.వీధిలో లబ్ధిదారుల ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి-సీలేరు

పివిటిజి గిరిజనులకు ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ద్వారా ఒక్కొక్క ఇంటికి రూ.2.29 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, అది సరిపోవడం లేదని, యూనిట్ ధరను రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎపి ఆదివాసీ గిరిజన సంఘం, మర్రి కామయ్య సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జీకే వీధి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి, జీకే వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావుకు, హౌసింగ్ జేఈ సూరిబాబుకు వినతిపత్రం అందజేశారు. వీరి ఆందోళనకు సిపిఎం మండల కార్యదర్శి, గాలికొండ ఎంపీటీసీ సభ్యులు అంపరంగి బుజ్జిబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బుజ్జిబాబు మాట్లాడుతూ పివిటిజిలు ఇల్లు నిర్మాణానికి ముందస్తుగా వారి ఖాతాల్లో పేమెంట్ల కింద నగదు జమ చేయాలని, పీవీటీజీలకు లబ్ధి చేకురేలా గృహ నిర్మాణ సర్వే చేయాలని కోరారు. అర్హులైన పివిటిజిలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని, మారుమూల గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు వచ్చే విధంగా కలెక్టర్ దినేష్ కుమార్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామంలో గిరిజనులకు రహదారులు లేక అష్టకష్టాలు పడుతున్నారని, అత్యావసర సమయాల్లో వైద్య సేవలు అందడం లేదని, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పివిటిజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొర్ర బాలయ్య, ఆదిమ సేవ సంఘం జిల్లా నాయకులు కొర్ర జగన్, పెదవాల్ సర్పంచ్ వంశీకృష్ణ, సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కుడు అశోక్, సంకాడ మాజీ ఎంపీటీసీ జిన్ను, గిరిజన సంఘం మండల నాయకులు గేములు పరమేష్ కృష్ణ, అడప విష్ణుమూర్తి, పివిటిజి గిరిజనులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పివిటిజిలు

అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి-రంపచోడవరం : వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. గిరిజన సంక్షేమ, పంచాయతీరాజ్, గహ నిర్మాణం, ఏపీఈపీడీసీఎల్, రోడ్లు భవనాలు, గ్రామీణ తాగునీటి సరఫరా, పిఐయు తదితర శాఖల ఇంజనీర్లతో స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం ఐటిడిఎ పిఒ సింహాచలం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాల్లో కరెంట్ సౌకర్యం లేని గృహాలను గుర్తించి నివేదిక సమర్పించాలని, పిఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహాలకు సోలార్ రూఫ్ టాప్ విద్యుత్తును ప్రభుత్వం రాయితీతో ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. రహదారుల నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్ కొరకు ఎప్పటికప్పుడు డివిజనల్ ఫారెస్ట్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఏజెన్సీలో చెక్ డ్యాములు, మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మాణం, గృహ నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎవరైనా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అభివృద్ధి పనులపై అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, గౌతమి, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, దివాకర్, సాయి సతీష్, శివ, ఏఈలు సత్యనారాయణ, నాగరాజు, దొరబాబు, పి.వెంకటరమణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

516ఇ జాతీయ రహదారి నిర్మాణం వల్ల గృహాలు, షాపులు భూములు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బాధితులతో సబ్ కలెక్టర్ మాట్లాడి వారి నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు తమకు నష్టపరిహారం అందలేదని, అనేకమార్లు అధికారులకు తెలియజేసినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల పూర్తి వివరాలు సేకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరహారం రెండు నెలలు అందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. తహాశీల్దారు అల్లు సత్యనారాయణకు, సిబ్బందికి, హైవే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు ఇల్లు, షాపులు కోల్పోయిన బాధితులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 516ఇ బాధితుల నుండి అర్జీలు స్వీకరణ

అడ్డతీగల : జాతీయ రహదారి 516ఇ నిర్మాణం వల్ల భూమి, ఇళ్లు నష్టపోతున్న బాధితుల నుండి అర్జీలను సోమవారం స్థానిక మండల తహశీల్దారు కార్యాలయంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ స్వీకరించారు. అర్జీదారుల నుండి తీసుకున్న రికార్డులను పరిశీలించి వారి సమస్యలను విని, వాటిని పరిష్కరించే విధంగా తహశీల్దారు, డిటి, విఆర్ఓలకు ఆదేశాలిచ్చారు. రికార్డుల్లో ఏమైనా లోపాలు ఉంటే వాటిని గుర్తించి ఆ సమస్య పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాస్, డిటి తేజస్విని, ఎంపీడీవో చిన్న, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, 70 మంది బాధితులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐలు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి - చింతపల్లి : ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి ఎస్ఐలు వెంకటేశ్వరరావు, వెంకటరమణ అన్నారు. డిఎస్‌పి షహబాజ్ అహమ్మద్ ఆదేశాల మేరకు సీఐ వినోద్ బాబు సూచనలతో సోమవారం మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సమస్యలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్, వాహన రాకపోకలలో నిబంధనలు పాటించని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ్ ప్రధాన రహదారికి ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులను పార్కింగ్ చెయ్యరాదని వాహనదారులకు సూచించారు. ప్రస్తుతం చింతపల్లి మీదుగా రహదారి విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నందున వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడంతోపాటు, తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని అవగాహన కలిగించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు, జరిమానాలు తప్పవన్నారు.కార్యక్రమంలో ఎస్ శ్రీధర్, శ్రీనివాసరావు, రామారావు, జాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బైకిస్ట్‌కు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-జి.మాడుగుల : మండలంలోని కె.కోడాపల్లి పంచాయతీ బంధవీధి గ్రామ సమీపంలో ఉన్న మలుపు వద్ద సోమవారం ద్విచక్రవాహనాన్ని టిప్పర్ బలంగా ఢీకొన్న ఘటనలో బైకిస్ట్‌కు తీవ్రగాయాలయ్యాయి. బీరం పంచాయతీ తాడేవీధి గ్రామానికి చెందిన రమణ బైక్‌పై వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో బైకిస్ట్ కాలుపై నుంచి టిప్పర్ వెళ్లడంతో రమణ కాలు నుజ్జునుజ్జయ్యింది. బాధితుడిని వెంటనే పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రికి వైద్యానికి తరలించారు.

విసిసి ఆటల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి -మధురవాడ : వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఆసరా చారిటబుల్ ఆధ్వర్యాన నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు మెమోంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. మధురవాడ జోన్‌లోని పరదేశిపాలెం, శారదానగర్, పిపిటు కాలనీ, వైఎస్ఆర్.కాలనీ -1, 2లు, డ్రైవర్స్ కాలనీ, స్వయంకృషి నగర్, అయ్యప్పనగర్, స్వయంకృషి నగర్-2, ఎస్‌సి కాలనీ, కొమ్మాది విలేజ్, అమరావతి కాలనీ, కేటు కాలనీ, బాంబే కాలనీ- 1, 2, స్వతంత్ర నగర్, పవన్‌మిత్ర అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో పిల్లలకు పరుగు, కబడ్డీ, ఖోఖో, మ్యూజికల్ చైర్, వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, చెస్, గ్లాస్ బెలూన్ పోటీలు నిర్వహించారు. 456 మంది పిల్లలు పోటీల్లో పాల్గొన్నారు. జోన్ కన్వీనర్ డి.కొండమ్మ, ఉమాశైలజ, ఏరియా టీమ్ లీడర్లు నందిని, భారతి, సుజాత, పుష్ప, విజ్ఞ, ప్రసన్న, వాసవి, ఉష, ఈశ్వరి, భవాని, పద్మ, రాజు, స్టాలిన్, రాములమ్మ, చాముండేశ్వరి, మంగశ్రీ, దివ్య, కరుణ, సంధ్య టీమ్ లీడర్లు పిల్లలకి విజ్ఞానం వినోదం వికాసం ఉండాలని పోటీల్లో ప్రోత్సహించారు.

గీతంలో గాయని సునీత సందడి

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం ప్రముఖ సినీ నేపథ్యగాయిని సునీత తన స్వరాలతో సందడి చేశారు. గీతం హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సునీత పాల్గొన్నారు. యువత చదువుతో పాటు సంగీతం, నృత్యం, చిత్రకళలలో ఏదో ఒక దానిలో ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గీతంలో ప్రవేశం పొందే విద్యార్థులకు సంగీతంతో సహ ఇతర భారతీయ కళలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఒత్తిడిని దూరం చేసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు పాటలను పాడి వినిపించారు. అనంతరం సునీతను గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గౌతమ్‌రావు సన్మానించారు.

శిశువుకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-కూనవరం : కూనవరం నవజాతి శిశువు కేంద్రంలో బరువు తక్కువతో జన్మించిన శిశువుకు ఇక్కడి వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించి పది రోజుల్లో శిశువు బరువు పెరిగేలా చేశారు. చింతూరు మండలం లక్కవరం గ్రామానికి చెందిన పూసం సిసింద్రీ ధనలక్ష్మి సెప్టెంబర్ 3న మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. ఆ బిడ్డ పుట్టినప్పుడు 2.8కేజీలు ఉండగా, ఆ తరువాత ఆరోగ్యం సక్రమంగా లేకపోవడం, బరువు బాగా తగ్గిపోతుండడంతో తల్లి దండ్రులు కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉన్న నవ జాతి శిశు కేంద్రంలో ఈ నెల 9వ తేదీన చేర్పించారు. ఈ కేంద్రంలో శిశువు ను చేర్పించే సమయంలో 2కేజీల 30గ్రాములు ఉండడంతో పాటు అనారోగ్యంగా ఉన్నాడు. ఇక్కడ సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్ బాబు నేతృత్వంలో ఎస్ఎన్‌సీయూ చిన్న పిల్లల వైద్యురాలు డాక్టర్ ప్రజ్వల, పీడియ ట్రిషియన్ డాక్టర్ కార్తిక్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది పది రోజుల పాటు మెరుగైన వైద్య సేవలు అందించారు. దీంతో సోమవారం నాటికి ఆ బిడ్డ 3కేజీల 100గ్రాములు బరువు పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉండంతో డిశ్చార్జ్ చేశారు. ఈ బిడ్డ ఆరోగ్యంపై డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పి పుల్లయ్య ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకొని వైద్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ మేరకు వివరాలను సోమవారం మీడియా సమావేశంలో సూపరింటెండెంట్ మహేష్‌బాబు వెల్లడించారు. బరువు తక్కువతో పుట్టిన బిడ్డలకు వైద్య సేవలు అందించడం ఇది రెండో కేసు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ప్రజ్వల, పీడియాట్రిషన్ డాక్టర్ కార్తీక్, గైనకాలజిస్ట్ డాక్టర్ పి శ్వేత, డాక్టర్ తేజ, ఎస్ఎన్‌సియు స్టేట్ జోనల్ మేనేజర్ అమీర్ అహ్మద్, ఎస్ఎన్‌సియు సిబ్బంది కె.ఇందు, పి సాయమ్మ, దుర్గమ్మ, ఏ.శ్రీవల్లి, బి.మౌనిక, కే సత్యపావని, ఆయా భద్రకాళి పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలి

ప్రజాశక్తి-దేవీపట్నం : పోలవరం ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ ఆధ్వర్యాన సోమవారం తహశీల్దారు సత్యనారాయణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కాలనీ తున్నూరు గ్రామ పంచాయతీ, కచ్చులూరు గ్రామానికి చెందిన కొణుతుల నాగలక్ష్మి కుటుంబానికి గతంలో ఎల్ఎంసి యూనిట్ వారు గృహానికి నష్టపరహారం ఇచ్చారని, కానీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయలేదని పేర్కొన్నారు. వెంటనే పున:పరిశీలన చేసి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు యలగాడ నాగేశ్వరావు, కారం రామన్న దొర, ఎన్.లక్ష్మణ్, కె.దుర్గబాబు పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాలకు చేయూత

ప్రజాశక్తి - కూనవరం : మండలంలోని ఉదయభాస్కర్ కాలనీలో వచ్చిన వరదలకు సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ రూ.64 వేలు విలువ గల రేకులు, ఐరన్ పైపులు, సిమెంట్ పోల్స్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూనవరం మండల అధ్యక్షులు ప్రకాష్ రావు, అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కర్, మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు, నాయకులు ఉమా మహేశ్వరరావు, ట్రస్టు సభ్యులు రియాజ్ సుఫీ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మేధో సంపత్తి హక్కులపై సదస్సు

ప్రజాశక్తి-చింతూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నాగపూర్ రాజీవ్ గాంధీ జాతీయ మేధో సంపత్తి నిర్వహణ సంస్థ సహకారంతో 'మేధో సంపత్తి హక్కులు, పేటెంట్లు, డిజైన్ ఫైలింగ్' అన్న అంశంపై ఆన్‌లైన్‌లో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. నాగపూర్ రిసోర్స్ పర్సన్ పేటెంట్స్, డిజైన్ అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ భరత్ ఎన్ సూర్యవంశీ మాట్లాడారు. కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు ముల్లి శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి.హారతి పాల్గొన్నారు.

'హెల్పింగ్ హ్యాండ్స్' నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కూనవరం : హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీని కూనవరం మండలం పల్లూరు గ్రామంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఆవుల రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి సాయిప్రదీప్, కోశాధికారిగా ఆవుల సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా కర్నాటి సత్యనరేష్, ఆవుల సతీష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఆవుల వెంకటేష్, కంటే ప్రతాప్, ప్రచార కార్యదర్శులుగా కర్నాటి శ్రీనివాసవర్మ, నస్కూరి ప్రశాంత్, నస్కూరి రవి, కార్యవర్గ సభ్యులుగా పూరేటి శ్యామ్ వర్ధన్, కర్నాటి శ్రీవిష్ణు రామారావు, ఆవుల శ్రావణ్ కుమార్, నస్కూరి సాయి సందీప్, నస్కూరి సతీష్ కుమార్, కర్నాటి సీతారామక్రిష్ణ ఎన్నికయ్యారు.